www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 1 డిసెంబర్ 2024

5

కాకినాడ



డిసెంబర్ 2న వికలాంగుల క్రీడా పోటీలు

ప్రజాశక్తి - కాకినాడ

అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవం సందర్భంగా డిసెంబర్ 2న ఓపెన్ కేటగిరిలో వికలాంగుల క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు జిల్లా క్రీడా ప్రాధికారి సంస్థ అధికారి బి.శ్రీనివాస్‌కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. పురుషులు, మహిళలకు 100 మీటర్ల పరుగు పందెం, షాట్ పుట్, చెస్‌లకు నిర్వహిస్తారని అన్నారు. పురుషులకు వాలీబాల్, మహిళలకు త్రోబాల్ పోటీలు ఉంటాయన్నారు. ఆశక్తి గల వారు డిసెంబర్ రెండవ తేదీ ఉదయం 8 గంటలకు జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ కాకినాడ క్రీడా ప్రాంగణం వద్దకు రావాలన్నారు. మరిన్ని వివరాలకు 9985113210 ఫోన్ నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

తుపానుతో రైతుల్లో అలజడి

- అక్కడక్కడా నేలనంటిన వరి
- పంట చేతికొచ్చే వేళ దుస్థితి

ఫెంగల్ తుపానుతో రైతుల్లో అలజడి నెలకొంది. అక్కడక్కడా కురుస్తున్న భారీ వర్షాలు, గాలులకు వరి పంట నేలకొరిగింది. వరి పనలపై ఉన్న రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. తీర ప్రాంతాల్లో సముద్రం అల్లకల్లోలంగా ఉంది.

ప్రజాశక్తి - యంత్రాంగం

రాజోలు డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 1.63 లక్షల ఎకరాల్లో ఖరీఫ్ వరి సాగు చేశారు. జిల్లాలో ఇప్పటి వరకు 94,597 ఎకరాల్లో నూర్పిళ్లు పూర్తయ్యాయి. రైతులు ధాన్యాన్ని ఒబ్బిడి చేసుకున్నారు. 161 ఎకరాల్లో వరి చేలు పనల మీద ఉంది. 370 ఎకరాలకు చెందిన రాశులు కుప్పలపై ఉన్నాయి. సుమారు 60 వేల ఎకరాల్లో వరి చేలు కోతల జరగాల్సి ఉందని వ్యవసాయ శాఖ అధికారులు చెబుతున్నారు.

ఈ ఏడాది పొలాలకు నీటి ఎద్దడి సమస్య ఉన్నప్పటికీ రైతులు ప్రత్యామ్నాయ మార్గాలు వెతుక్కుంటూ పంటను కంటికిరెప్పలా కాపాడుకున్నారు. నాట్లు వేసే సమయంలో వచ్చిన వర్షాలకు మొత్తం మునిగిపోయాయి. అధిక రేట్లకు నారును కొనుగోలుచేసి రెండోసారి వేశారు. నాట్లు వేసిన 20 రోజులకే మరోసారి వర్షాలు పడటంతో పూర్తిగా దెబ్బతిన్నాయి. ఒకటికి రెండుసార్లు పంటలు దెబ్బతిని రైతులు అల్లాడిపోయారు. పంటలు పూర్తిగా దెబ్బతిని కనీసం నష్టపరిహారం కూడా అందక ఇప్పటికే అల్లాడిపోతున్న రైతులు ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు భయంతో దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు.

తీర ప్రాంతం మండలాలైన ఐ.పోలవరం, కాట్రేనికోన, ఉప్పలగుప్తం, అల్లవరం, మామిడికుదురు, మలికిపురం, సఖినేటిపల్లిలో గాలుల ప్రభావం ఎక్కువగా ఉంది. అక్కడక్కడా వరి చేలు నేలకొరుగుతున్నాయి. ఆది, సోమ వారాల్లో కనుక వర్షాలు పడితే ఇబ్బంది ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. వరి కోతలు పూర్తి చేసి పనల మీద ఉంచిన వారు, రాశులుగా పోసిన వారు ఎక్కువగా ఆందోళన చెందుతున్నారు. ధాన్యాన్ని వేగంగా ఒబ్బిడి చేసుకునే పనిలో పడ్డారు. జిల్లాకు భారీ వర్షాలు ఉండవని వాతావరణ శాఖ ప్రకటించినప్పటికీ కొద్దిపాటి వర్షం కురిసినా యంత్రాలతో కోతలకు అవాంతరాలు ఏర్పడతాయని రైతులు వాపోతున్నారు. అమలాపురం, రాజోలు, పి.గన్నవరం వ్యవసాయ సబ్ డివిజన్ల పరిధిలో మూడొంతుల ప్రాంతాల్లో మాత్రం దిగుబడి 20 బస్తాలకు మించి వచ్చే అవకాశం లేదని రైతులు వాపోతున్నారు. ఉప్పలగుప్తం, అల్లవరం, సఖినేటిపల్లి, మలికిపురం, కాట్రేనికోన మండలాల పరిధిలో సముద్ర తీరాన్ని ఆనుకుని ఉన్న గ్రామాల్లో వరి బాగా దెబ్బతింది. ఈ ప్రాంతంలో సుమారు 41,150 ఎకరాల్లో వరిసాగు జరుగుతోంది. కనీస పెట్టుబడులు కూడా రావని, వస్తున్న దిగుబడిలో తాలు, తప్పలు అధికంగా వచ్చే అవకాశముందని వారు ఆందోళన చెందుతున్నారు. కొంతమంది రైతులు రెండుసార్లు నారుమడులు వేయాల్సి వచ్చింది. ఇన్ని అవాంతరాలు దాటి ఉన్న కొద్దిపాటి ధాన్యాన్ని పొందుదామనుకుంటున్న రైతులకు తుపాను ప్రభావం కొత్త ఆందోళన రేకెత్తిస్తోంది.

ఉప్పలగుప్తం తుపాను ప్రభావంతో ఉప్పలగుప్తం సముద్ర తీరంలో అలజడి నెలకొంది. సముద్రపు అలలు ఉవ్వెత్తున ఎగసి పడుతూ సముద్రం అల్లకల్లోలంగా మారింది. శనివారం ఉదయం నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి జనజీవనం స్తంభించింది. తీర గ్రామాలైన ఎస్.యానాం, వాసాలతిప్ప, ఎన్.కొత్తపల్లి, రాఘవులపేటలో మత్స్యకారులు చేపల వేటకు స్వస్తి పలికి ఇంటికే పరిమితం అయ్యారు. అధికారులు ముందస్తు జాగ్రత్తలు తెలపడంతో కొంతమేర వరి పంటను రైతులు ఒబ్బిడి చేసుకోగా చాలావరకు వంట వరి చేలల్లోనే ఉండిపోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు యధావిధిగా పనిచేయడంతో ఎడతెరిపి లేని వర్షానికి విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు. మరో రెండు రోజులు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో ప్రజల ఆందోళన చెందుతున్నారు. **మామిడికుదురులో** ఈదురు గాలులకు పలుచోట్ల వరి పంట నేల కొరిగాయి. కోత కోసి కుప్ప నూర్చిన ధాన్యం తడవకుండా రైతులు ధాన్యం రాశులపై బరకాలు కప్పారు. **రామచంద్రపురంలో** శుక్రవారం సాయంత్రం నుంచి వర్షాలు కురుస్తున్నాయి. జనసంచారం లేక మెయిన్ రోడ్లన్నీ వెలవెలబోయాయి. **కోటనందూరు** కాకరపల్లి, అల్లిపూడిలో పెను గాలులతో కూడిన వర్షం కురిసింది. విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. పెనుగాలులకు అల్లిపూడిలో చెట్లు విరిగి పడుకోవడంతో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది. అల్లిపూడి, కాకరపల్లి కోటనందూరులో వర్షంతో పంట తడిసిపోయింది. **యు.కొత్తపల్లి** తుపాను కారణంగా రెండు రోజుల నుండి ఉప్పాడ తీరం రాకాసి అలలు అలజడి సృష్టిస్తున్నాయి. ఉవ్వెతున్న ఎగసి పడుతున్న అలల కారణంగా ఉప్పాడ పంచాయతీ పరిధిలోని మాయాపట్నం మత్స్యకార గృహాలు కోతకు గురవుతున్నాయి. ఉప్పాడ నుండి నేమాం వరకూ అలల తాకిడికి రక్షణగా వేసిన రాళ్లు రోడ్డుపైకి చేరాయి. **కాట్రేనికోన** మండలంలో ఉదయం నుంచి ఎడతెరిపిలేకుండా వర్షం కురుస్తోంది. సగం వంతు వరిపంట కోతలు కోసి చేలలో పనలపై ఉండగా పావు వంతు భాగం ధాన్యం కల్లాలలో రాశులుగా పడివుంది. పనలు చేలపై ఉండడంతో అవి తడిసిపోయి మొక్క మొలిచే పరిస్థితి ఏర్పడింది. **ఆత్రేయపురంలో** ఈదురు గాలులకు అక్కడక్కడా వరి పంట పొలాలు నేలకొరిగాయి. **ముమ్మిడివరంలో** ధాన్యంపు రాశులు తడిసి ముద్దయ్యాయి.



ఉప్పలగుప్తంలో సముద్రపు అలల ఉధృతి





కాట్రేనికోన మండలంలో నేలకొరిగిన వరిచేలు



అధికారులతో సమీక్షిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ సముద్రతీరలో ఉన్న బీచ్ ప్రాంతాన్ని పర్యాటకులకు ఆకర్షణియంగా, ఆహ్లాదకరంగా మలిచేందుకు చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ షాన్‌మోహన్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జెసి రాహుల్‌మీనా, మున్సిపల్ కమిష నర్ భావనతో కలిసి రెవెన్యూ, పర్యటకం, జిల్లా పరిషత్, పంచాయతీ, కుడా, శిల్పారామం, ఆర్‌టిసి తదితర శాఖల అధికారులతో సముద్ర తీరంలో సాగర సంబరాలు నిర్వహణకు చేపట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలు, కుడా ఆధ్వ ర్యంలో ఏర్పాటు చేసిన ఎయిర్ క్రాఫ్ట్ ప్రారంభం, బీచ్ ఫ్రెంట్, రెస్టారెంట్, లైటింగ్, ఎగ్జిబిషన్స్, బీచ్ క్లీనింగ్, గ్లాస్ బ్రిడ్జి వంటి విషయాలను సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి కాకినాడ సముద్రతీర ప్రాంతానికి రోజు వేలాది మంది సందర్శకులు వస్తూ ఉంటార న్నారు. సందర్శకులకు మంచి ఆహ్లాదాన్ని అందించడంతో పాటు సముద్ర తీర ప్రాంతాన్ని ఆకర్షణంగా తీర్చిదిద్దేందుకు అవస రమైన చర్యలు చేపట్టాల న్నారు. కాకినాడ రూరల్ మండలం వాకలపూడి వద్ద ఉన్న బీచ్ పార్క్, కుడా ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎయిర్ క్రాఫ్ట్‌ను రానున్న డిసెంబర్ 20 నాటికి సందర్శకులకు అందుబా టులోకి తీసుకురావాలన్నారు. ఇందుకు పర్యా టకం, మున్సిపల్ కార్పొరేషన్, జిల్లా పరిషత్, పంచాయతీ, శిల్పారామం ఇతర శాఖల అధికారులు ప్రణాళిక ప్రకారం పని చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రధానంగా రెండు నెలలపాటు ప్రతిరోజు బీచ్ క్లీనింగ్‌పై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ప్లాస్టిక్ రహిత, పర్యావరణ సహిత, క్లీన్ అండ్ గ్రీన్ గా బీచ్ పార్క్‌ను తీర్చిదిద్దాలన్నారు. రిసార్ట్స్‌ను కూడా అందుబాటులోకి తీసుకురావాలన్నారు. సందర్శకు లకు ఏవిధమైన అసౌకర్యం కలగకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. శిల్పారామాన్ని ఇంకా సందర్శకులకు ఆకర్షణంగా తీర్చిదిద్దేందుకు అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ సమా వేశంలో జడ్‌పి సిఇఒ వివివి ఎస్.లక్ష్మణ రావు, ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, పంచా యతీ అధికారి వి.రవికుమార్, జిల్లా పర్యా టకశాఖ అధికారి పి.పోశయ్య, ఎపిటిడిసి మేనేజర్ సిహెచ్.పవన్ కుమార్, డిఇ జి.సత్యనారాయణ, ఎపిఒ వి.త్రిమూర్తులు, శిల్పారామం ప్రతినిధి సి.మోహన్ తేజ, కుడా, ఆర్‌టిసి అధికారులు పాల్గొన్నారు.

3న జిల్లా స్థాయి పర్యావరణ సైన్స్ కాంగ్రెస్

ప్రజాశక్తి - కాకినాడ

ఈ నెల 3వ తేదీన జిల్లా స్థాయి పర్యావరణ సైన్స్ కాంగ్రెస్‌ను నిర్వహిస్తున్నట్లు డిఇఒ పి.రమేష్ తెలి పారు. శనివారం జిల్లా విద్యా శాఖ కార్యా లయంలో పోస్టర్‌ను ఆయన ఆవిష్కరిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎపి నేషనల్ గ్రీన్ కోర్, విద్యా శాఖ అధ్వర్యంలో ఈ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో చెత్త నుంచి సంపద తయారు చేయుట అనే అంశంపై ప్రద ర్శన ఉంటుందన్నారు. పి.నాగేశ్వరరావు, కె.రాజశేఖర్, ఎం.వెంకట్రావు, కేసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పవన్ ప్రశ్నలకు సిఎం సమాధానం చెప్పాలి

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ పోర్టులో పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ వేసిన ప్రశ్నలకు సిఎం చంద్రబాబు సమాధానం చెప్పాలని వైసిపి జిల్లా అధ్యక్షులు కురసాల కన్నబాబు డిమాండ్ చేశారు. శనివారం స్థానిక రమణయ్యపేట వైసిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అభివృద్ధి జరగాలంటే చంద్రబాబు రావాలని, విజన్ ఉన్న నాయకుడంటూ జనసేన, బిజెపితో పొత్తు పెట్టుకుని అధికారంలోకి వచ్చిన కూటమి పార్టీల మధ్య సంఖ్యత లేదనే అనుమానం కల్గుతుందన్నారు. డిప్యూటీ సిఎంను పోర్టులోకి రానీయడం లేదని పవన్ అన్నారంటే కూటమి ప్రభుత్వంలో ఏమీ జరుగుతుందనే అనుమానం ప్రజల్లో నెలకొందని అన్నారు. ఒకవేళ కసాబ్ లాంటి తీవ్రవాదులు చొరబడితే ఎవరూ సమాధానం చెపుతారని ప్రశ్నించిన పవన్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు సమాధానం చెప్పాలన్నారు. కలెక్టర్ వెళ్ళిన షిప్‌లోకి డిప్యూటీ సిఎంను ఎందుకు వెళ్లనీయలేదో స్పష్టం చేయాలన్నారు. గతంలో మంత్రి నాదేండ్ల మనోహర్ పట్టుకున్న బియ్యాన్ని మళ్ళీ విడుదల చేశారన్నారు. బియ్యాన్ని విడుదల చేసినప్పుడు సివిల్ సప్లయి శాఖ ఏ షరతులు మీద విడుదల చేసిందో బయట పెట్టాలన్నారు. పోర్టు వద్ద రెండు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారని, ఆ చెక్ పోస్టులు దాటి బియ్యం పోర్టులోకి ఏలా వెళ్ళాయని ప్రశ్నించారు. అక్రమాలు జరుగుతున్న పోర్టు రాష్ట్ర ప్రభుత్వం ఆధీనంలోనిదేనని చెప్పారు. ఇప్పటికి రేషన్ బియ్యం దందా జరుగుతుందని, సిస్టంలో ఉన్న లోపాలను సరిచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఐదు నెలలు కాకముందే ప్రజలపై కూటమి ప్రభుత్వం అనేక భారాలను వేసిందని దుయ్యబట్టారు. విద్యుత్ ఛార్జీలు పెంచమని ఎన్నికలకు మందు చెప్పిన చంద్రబాబు నేడు వేల కోట్ల భారాన్ని ప్రజలపై వేయడం దారుణమన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న కురసాల కన్నబాబు

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు

-అధికారుల నిర్లక్ష్యంపై నిలదీత

-వాడివేడిగా కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ ప్రజలు ఎదురొంటున్న సమస్యలపై కౌన్సిలర్లు కౌన్సిల్ వేదికగా గళమెత్తారు. సమస్యలను పరిష్కరిండంలో అధికారుల నిర్లక్ష్యాన్ని నిలదీశారు. శనివారం మున్సిపల్ కౌన్సిల సమావేశం ఛైర్‌పర్సన్ బొడ్డు తులసిమంగతాయారు అధ్యక్షతన జరిగింది. పట్టణంలో పూర్తిస్థాయిలో మంచినీటి సరఫరా జరగటం లేదని, అనేక వార్డుల్లో పారిశుధ్యం అధ్వానంగా ఉందని, పాండవుల మెట్టపై ఉన్న శతాబ్ది పార్కు అభివృద్ధి నత్త నడకన సాగుతుందని పలువురు కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులను నిలదీశారు. కౌన్సిలర్లు విజ్జపు రాజశేఖర్, పప్పల దుర్గారావు మాట్లాడుతూ పట్టణంలో గత కొన్ని రోజులుగా మంచినీరు సక్రమంగా సరపరా కాక ప్రజలు అవస్థలు పడుతున్నా రన్నారు. పట్టణానికి గోదావరి మంచినీటి సరఫరా జరిగే సామర్లకోట సాంబమూర్తి రిజర్వాయర్ వద్ద ఉన్న రెండు మోటార్లు చెడిపోవడంతోపాటు, పద్మనాభ కాలనీ, వరహాలయ్య పేటలలోని మంచినీటి బోర్లు పని చేయక పోవడంతో పట్టణ ప్రజలు తాగునీటి కోసం ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. యుద్ధ ప్రాతిపదికపై మరమ్మతు పనులు చేయించాల్సిన అధికారులు నిర్ల క్ష్యంగా వ్యవహరించడాన్ని వారు తప్పుబట్టారు. పాండవుల మెట్టపై ఉన్న శతాబ్ది పార్కు అభివృద్ధికి నాలుగు నెలల క్రితం కౌన్సిల్ రూ.25 లక్షలు కేటాయించినా పనులు ఎందుకు నత్తనడకన సాగుతున్నాయని నిల దీశారు. దీనిపై ఛైర్‌పర్సన్ తులసి మంగ తాయారు మాట్లాడుతూ తనకు కూడా మంచినీటి సమస్యపై చాలామంది ఫిర్యాదు చేశారన్నారు. వెంటనే ఈ సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. 2వ వార్డ్ కౌన్సిలర్ ఆకుల కృష్ణ బాపూజీ మాట్లాడుతూ సంవత్సరాలు గడుస్తున్న లబ్ధిదారులకు టిడ్కో గృహాలు అప్పగించకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. తక్షణమే లబ్ధిదారులకు గృహాలను అప్పగించాలని డిమాండ్ చేశారు. తన వార్డులో పారిశుధ్య సమస్య తీవ్రంగా ఉందన్నారు. తన వార్డు పరిధిలో కల్వర్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలని కౌన్సిలర్ విడదాసరి రాజా డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో వైస్ ఛైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, మున్సిపల్ కమిషనర్ టివి.పద్మావతి, మేనేజర్ జ్యోతిరాణి, డిఇ ఇడిఎస్. ప్రకాష్‌రావు, ఎఇలు కృష్ణదేవప్రసాద్, ఉమామహేశ్వరి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.



సమస్యలను ఏకరువు పెడుతున్న కౌన్సిలర్ రాజశేఖర్

రూ.250 కోట్లతో జియో ట్యూబ్ నిర్మాణం

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

త్వరలోనే రూ.250 కోట్లతో ఉప్పాడ నుంచి కోనపపేట వరకూ జియో ట్యూబు నిర్మాణాన్ని చేపడతామని మాజీ ఎంఎల్‌ఎ ఎస్‌విఎస్‌ఎస్.వర్మ అన్నారు. శనివారం ఉప్పాడలో ఉన్న మాయా పట్నం, సూరడాపేట తదితర గ్రామాల్లో ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తుపాను కారణంగా తీర ప్రాంత వాసుల్ని సురక్ష ప్రాంతాలకు తరలించడం జరిగిందని, త్వరలోనే రూ.250 కోట్లతో జియో ట్యూబ్ నిర్మాణం చేపట్టడానికి సీఎం, డిప్యూటీ సీఎం చర్చిస్తున్నారని అన్నారు. సముద్రపు కోత వల్ల ఇల్లు కోల్పోయిన వారికి ఇల్లు పట్టాలు ఇప్పించే కార్యక్రమం చేపడతామని తెలిపారు. ఈ పర్యటనలో టిడిపి మండల అధ్యక్షుడు అనిశెట్టి సత్యానంద, మత్స్యకార నాయకులు చోడిపల్లి ప్రసాద్, రాచపల్లి సనపయ్య, కొవ్వూరు రాంబాబు, సత్యవతి, ఓసిపల్లి అప్పన్న పాల్గొన్నారు.




సముద్ర కోత ప్రాంతాన్ని పరిశీలిస్తున్న మాజీ ఎంఎల్ఎ వర్మ

ఇంజినీరింగ్ సిబ్బంది సమ్మె నోటీస్

ప్రజాశక్తి - సామర్లకోట

మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖలో పనిచేస్తున్న అవుట్ సోర్సింగ్ సిబ్బంది మున్సి పల్ కమిషనర్ ఎ.శ్రీవిద్యకు శనివారం సమ్మె నోటీస్ అందజేశారు. రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు తమకున్న సమస్యల పరి ష్కారం కోరుతూ 9వ తేదీన సమ్మెకు సిద్ధమ వుతున్నట్టు సిబ్బంది ప్రకటించారు. ఈ కార్య క్రమంలో కార్మికులు ఎన్‌వి.రామరాజు, పి. రామకృష్ణ, కె.యేసు, ఎఎస్‌బి లక్ష్మణ్, కెవివి సత్యనారాయణ, కె.రామమూర్తి పాల్గొన్నారు.



కమిషనర్‌కు నోటీసును ఇస్తున్న సిబ్బంది


అవార్డు ఎంతో బాధ్యతను పెంచింది

ప్రజాశక్తి - కాకినాడ

టైమ్స్ హెల్త్ ఎక్స్లెంట్ అవార్డ్ ఎంతో బాధ్యతను పెంచిందని డాక్టర్ బిహెచ్.వీర్రాజు అన్నారు. శనివారం నాగమల్లి తోట సెంటర్లో ఉన్న టీం హాస్పిటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు రాష్ట్రస్థాయిలో 2023-24 సంవత్సరానికి టైమ్స్ ఆఫ్ ఇండియా గ్రూప్ సంస్థ వైద్య సేవలు అందిస్తున్న హాస్పిటల్, వైద్యుల యొక్క ప్రతిభను గుర్తించి అందించే టైమ్స్ హెల్త్ ఎక్స్లెంట్ అవార్డ్‌ను అందుకున్నట్లు చెప్పారు. హైదరాబాద్ పార్క్ హయాత్ హోటల్లో గత రెండు రోజుల క్రితం నిర్వహించిన కార్యక్రమంలో గవర్నర్ విష్ణుదేవవర్మ చేతుల మీదుగా ఆ అవార్డును అందుకున్నట్లు తెలిపారు. అవార్డ్ అందుకోవడం కన్నా తమ ఆసుపత్రుల్లో వైద్యం అందుకుని ఆరోగ్యవంతులుగా వారి వారి ఇళ్లకు వెళ్ళడం తనకు ఎంతో సంతృప్తి ఇచ్చిందన్నారు. సూర్య గ్లోబల్ ఆసుపత్రి, టీం ఆసుపత్రిలలో తాను పడిన కష్టానికి ఈ అవార్డు దక్కిందన్నారు. ఈ అవార్డు అందుకున్న బాధ్యతతో నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండి సేవలందించస్తానని డాక్టర్ వీర్రాజు తెలిపారు.



డాక్టర్ వీర్రాజు



టిడ్కో గృహాల కేటాయింపులపై విచారణ చేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని గోర్స రోడ్డులో నిర్మించిన టిడ్కో గృహాల కేటాయింపుల్లో జరిగిన అక్రమాలపై విచారణ చేపట్టాలని పలువురు కౌన్సిలర్లు డిమాండ్ చేశారు. శనివారం కౌన్సిల్ సమావేశం ఛైర్‌పర్సన్ గండేపల్లి సూర్యవతి అధ్యక్షతన జరిగింది. ముందుగా నిర్ణయించిన అజెండాను చర్చించేందుకు సిద్ధమౌతున్న తరుణంలోనే కౌన్సిలర్ అల్లవరపు నగేష్ టిడ్కో గృహాల కేటాయింపుల్లో అక్రమాలు చోటుచేసుకున్నాయని, గతంలో పనిచేసిన టౌన్ ప్లానింగ్ అధికారే ఇందుకు కారణమని ఆరోపించారు. 20 మంది లబ్ధిదారుల పేర్లు తొలగించి, వారి స్థానంలో వేరే పేర్లు మార్చి అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. గృహాలు ఉన్నవారికే తిరిగి గృహాలు కేటాయింపులు చేశారని కౌన్సిలర్ బోను దేవా విమర్శంచారు. ప్రస్తుతం ఆ గృహ సముదాయాల్లో కనీస సౌకర్యాలు లేక లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని కౌన్సిలర్ రాయుడు శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు. టిడ్కో గృహాలను అర్హత లేని వారికి కేటాయించారని, దీనిపై సమగ్ర విచారణ చేయాలని కౌన్సిలర్లు పెదపాటి నాగేశ్వరరావు, సోమరౌతు లలితాదేవి డిమాండ్ చేశారు. కమిషనర్ నామ కనకారావు వివరణ ఇస్తూ 2017 -18 సంవత్సరంలో కేటాయించిన వారికే గృహాలను ఇచ్చారని, అయితే 2021లో ఉన్నతాధికారుల అనుమతితో లబ్ధిదారులు పేర్లు రివైజ్ చేయడం జరిగిందన్నారు. ఇప్పటివరకు 318 మందికి లబ్ధి దారులకు గృహాలు అప్పగించడం జరిగిందని, వారిలో 96 మంది ఇంకా గృహాల్లోకి రాలేదని తెలిపారు. రెండు నెలల్లో కాంట్రాక్ట్ ఏజెన్సీ ద్వారా అక్కడ మౌలిక సదుపాయాలు మెరుగు పరుస్తామన్నారు. పట్టణంలో అక్రమ కట్టడాలు, బైపాస్ రోడ్‌లో అక్రమ నిర్మాణాలు అనుమతులు లేకుండా జరుగుతున్నాయని, ఆయా ప్రాంతాల్లో విద్యుత్ కనెక్షన్లు, వాటర్ సప్లై నిలుపుదల చేయాలని కౌన్సిలర్ నాగేశ్వరరావు టౌన్ ప్లానింగ్ అధికారులకు సూచించారు. అనంతరం అజెండాలోని రెండు అంశాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ సమావేశంలో మున్సిపల్ అధికారులుపాల్గొన్నారు.



సమస్యలపై గళమెత్తుతున్న కౌన్సిలర్లు



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యులు

ఆదిత్యలో పలువురికి కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - గండేపల్లి

ఆదిత్య ఎన్‌ఎస్‌ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో డాక్టర్ అగర్వాల్ హాస్పిటల్ సహకారంతో సూరంపాలెం గ్రామంలో కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శనివారం జరిగిన ఈ శిబిరంలో ఎన్‌ఎస్‌ఎస్ వాలంటీర్లు ఇంటింటికీ వెళ్లి కళ్లకు సంబంధించిన బాధితులను గుర్తించి తీసుకొచ్చి వైద్య బృందంతో వైద్య సేవలు అందించారు. ఈ సందర్భంగా యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి ప్రతి ఒక్కరికి కంటి చూపు అనేది చాలా ముఖ్యమన్నారు. కళ్ళను జాగ్రత్తగా సంరక్షించుకోవాలని సూచించారు. కళ్ళ చూపును మెరుగు పరచుకోవడానికి ఆకుకూరలను ఆహారంగా తీసుకోవాలన్నారు. తక్కువ ధరకు అవసరం కళ్ళజోళ్లు అవసరమైన వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పోసిన బాబురావు, డీన్ క్యాంపస్ లైఫ్ మేనేజ్‌మెంట్ ప్రోఫెసర్ వి. సత్యనారాయణ, ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ బిహెచ్‌వి.వరప్రసాద్, ఎన్‌ఎస్‌ఎస్ ఆఫీసర్ బి.రాంబాబు, ఐవి.వీరాంజనేయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సత్యనారాయణ సేవలు మరువలేనివి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పి. మల్లవరం సర్పంచ్, మండ టిడిపి అధ్యక్షులు దున్న సత్యనారాయణ సేవలు మరువలేనివని ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు అన్నారు. ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన దున్న సత్యనారాయణ సంస్మరణ సభ పత్తిగొందిలోని ఆయన స్వగృహం వద్ద శనివారం బౌద్ధ ఉపాసకులు జక్కల ప్రసాద్‌బాబు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి మండల అధ్యక్షునిగా, రెండు పర్యాయాలు సర్పంచ్‌గా సత్యనారాయణ చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సత్యనారాయణ కుటుంబ సభ్యులకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో బుద్దిస్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా(బిఎస్ఐ) కాకినాడ జిల్లా అధ్యక్షులు గుత్తాల శ్రీరాములు, డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా అధ్యక్షులు పి.సుధీర్, జడ్‌పి మాజీ ఛైర్మన్ దున్న జనార్ధనరావు, కూర్మాన బాబ్జి, విశ్వజన కళామండలి రాష్ట్ర అధ్యక్షులు వడ్డి ఏడుకొండలు, బి.నరసింహమూర్తి, దున్న సుబ్రహ్మణ్యం, ఉంగరాల బూరిబాబు, గుత్తుల సాయి, టేకుమూడి లక్ష్మణరావు, నడింపల్లి వినోద్, కుటుంబ సభ్యులు దున్న గౌతమ్ పాల్గొన్నారు.



సభలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

నేరాలు ఘోరాలు

లక్ష్మీ శ్రీనివాస బ్యాంకర్స్ యజమానిపై దాడి

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక లక్ష్మీ శ్రీనివాస బ్యాంకర్స్ యజమాని రోతు నారాయణమూర్తిపై గుర్తుతెలియని ఇద్దరు వ్యక్తులు శనివారం దాడి చేసి పరారయ్యారు. దాడి సమాచారాన్ని తెలుసుకున్న ఎస్ఐ వెంకటేశ్వరరావు, సిబ్బందితో సంఘటన ప్రాంతానికి చేరుకుని వివరాలను సేకరించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ రెండు రోజుల క్రితం తాకట్టు పెట్టిన బంగారాన్ని విడిపించుకునేందుకు ఇద్దరు వ్యక్తులు వచ్చారని, అయితే తాకట్టు పెట్టిన సమయంలో ఇచ్చిన రసీదును తీసుకురావాలని బ్యాంకర్స్ యజమాని నారాయణమూర్తి చెప్పారని అన్నారు. ఈ కారణంగా ఈ దాడి జరిగినట్లు భావిస్తున్నామని అన్నారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేయనున్నట్లు చెప్పారు.

టిప్పర్ ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలంలోని తాళ్లూరు శివారున శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం...ఎల్లమిల్లి గ్రామానికి చెందిన కర్లం నాగరత్నం(58) ద్విచక్రవాహనంపై తాళ్లూరులో దేవాలయానికి వచ్చారు. తిరిగి వెళ్లే క్రమంలో తాళ్లూరు శివారున ఎదురుగా లారీ వేగంగా వచ్చి ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్రవాహనంపై ఉన్న ఇద్దరు రోడ్డుపై పడిపోయారు. వెనకవైపు కూర్చున్న నాగరత్నం పై నుంచి లారీ వెళ్లింది. దీంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందారు. నాగరత్నం కుమారుడు దుర్గారావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ యు.శివనాగబాబు తెలిపారు.

చెరువులో పడి వ్యక్తి మరణం

ప్రజాశక్తి - గొల్లప్రోలు

మండలంలోని చేబ్రోలులో ప్రమాదవశాత్తు ఒకవ్యక్తి చెరువులో పడి మృతి చెందారు. స్థానికులు వివరాలు తెలిపిన ప్రకారం..ఉలవల దేవుడు (55) ఉదయం చెరువు వద్దకు బయటికి వచ్చి జారిపడి పోయాడు. ఆ సమయంలో ఎవరూ చూడక పోవడంతో నీటిలో మునిగి మృతి చెందాడు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం పటవల శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి చెందారు. కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. మారేడుమిల్లి మండలం వెలమల కోటకు చెందిన తుంబురు సుబ్బారెడ్డి(24) కాకినాడలో ఒక హోటల్లో పనిచేస్తున్నారు. శుక్రవారం రాత్రి యానంలోని తన స్నేహితుని పుట్టినరోజు వేడుకలో పాల్గొన్నాడు. శనివారం తెల్లవారుజామున తిరిగి కాకినాడ ద్విచక్ర వాహనంపై బయలుదేరాడు. పటవల పైడా కళాశాల ప్రాంతంలో తన వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడటంతో తలకు బలమైన గాయం అయింది. దీంతో అక్కడికక్కడే ఆ వ్యక్తి మృతి చెందారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

ఆటో ఢీకొని మహిళ మృతి

ప్రజాశక్తి - గోపాలపురం

మండలంలో జగన్నాధపురం వద్ద రోడ్డు ప్రమాదంలో ఒక మహిళ మృతి చెందగా మరో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన శనివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం రెడ్డి గణపవరానికి చెందిన వామిశెట్టి వెంకటేశ్వరరావు, షేక్ బేగం (38) బైకుపై వాడపల్లి వెంకన్న ఆలయానికి వెళుతున్నారు. మండలంలోని జగన్నాధపురం వద్ద ఎదురుగా వస్తున్న ఆటో ఢీకొనడంతో ఇద్దరూ బైక్ పైన కింద పడిపోయి గాయపడ్డారు. స్థానికులు ఇద్దరిని 108లో గోపాలపురం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి నుంచి మెరుగైన వైద్యం కోసం రాజమండ్రి 108 అంబులెన్స్లో తరలిస్తుండగా మార్గం మధ్యలో బేగం మృతి చెందారు. ఎస్ఐ కె.సతీష్ కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

కోడిపందేలపై పోలీసుల దాడి

ప్రజాశక్తి - గోపాలపురం

చెరుకుమిల్లి గ్రామ పరిధిలో కోడిపందేలు నిర్వహిస్తున్నారనే సమాచారంతో దాడులు నిర్వహించినట్లు ఎస్ఐ కె.సతీష్ కుమార్ తెలిపారు. ఈ దాడులలో నలుగురిని అరెస్టు చేసి వారి నుంచి రూ.2600 నగదు, రెండు కోళ్లు సీజ్ చేసినట్లు తెలిపారు.

డ్రంక్ అండ్ డ్రైవ్లో 30 మందికి జరిమానా


ప్రజాశక్తి - యు. కొత్తపల్లి

గత కొద్ది రోజుల నుంచి డ్రంక్ అండ్ డ్రైవ్లో 30 మందిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్ఐ జి.వెంకటేష్ శనివారం తెలిపారు. డ్రంక్ అండ్ డ్రైవ్ పట్టుబడిన 30 మందిని పిఠాపురం కోర్టులో హాజరు పరచగా ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున జరిమానా న్యాయమూర్తి విధించారని తెలిపారు.

17 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - తాళ్లరేవు

ఎక్సైజ్ అధికారులు శనివారం జరిపిన దాడుల్లో కరప మండలం కరప గ్రామానికి చెందిన పుణ్యమంతుల అప్పలరాజు అనే వ్యక్తి నుంచి 17 అక్రమ మద్యం సీసాలు స్వాధీనం చేసుకుని, వ్యక్తిని అరెస్టు చేసినట్లు తెలిపారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐ. కె.కోటేశ్వర్, ఎస్ఐ నాగేంద్రప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.



బ్రిడ్జి వద్ద కన్పిస్తున్న ఫ్లెక్సీలు

ఫ్లెక్సీల తొలగింపులో నిర్లక్ష్యం

ప్రజాశక్తి - జగ్గంపేట

జిల్లాలో ఎంఎల్సి ఎన్నికల కోడ్ అమలులో ఉన్నా రాజకీయ నాయకులకు సంబంధించిన ఫ్లెక్సీలను తొలగించడంలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు. స్థానిక మెయిన్ రోడ్ అండర్ పాస్ ఇరుపక్కల రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు వేలాడుతూ ఉన్నాయి. అయితే శుక్రవారం పంచాయతీ సెక్రెటరీ తన సిబ్బందితో ఫ్లెక్సీలను తొలగించడంలో విఫలమయ్యారు. తక్షణమే సంబంధిత అధికారులు స్పందించి రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగించాలని పలువురు వాపోతున్నారు.

తుపానుతో కలవరం



ప్రజాశక్తి - తూర్పు గోదావరి డెస్క్

నైరుతి బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం తుపానుగా మారడంతో రైతులను ఆందోళనకు గురిచేసింది. ఖరీఫ్ పంట చేతికందే సమయంలో ఫెంగల్ తుపాన్ రైతుల్లో అలజడిని సృష్టించింది. వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అన్ని జిల్లాల యంత్రాంగాన్ని అప్రమత్తం చేసింది. కాకినాడ, డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పుగోదావరి జిల్లాల అధికార యంత్రాంగం రైతులను అప్రమత్తం చేస్తూ కార్యాచరణకు అడుగులు వేసింది. వరి పంట కోతలను వాయిదా వేసుకోవాలని, కళ్లాల్లో ఉన్న పంటను సురక్షిత ప్రాంతాలకు తరలించాలని, రైతుల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వహించింది. శనివారం రాత్రి సమయంలో పుదుచ్చేరి సమీపంలో ఫెంగల్ తుపాన్ తీరం దాటింది. రానున్న ఒకటి, రెండు రోజుల్లో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా ఒక మాదిరి వర్షాలు పడే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ హెచ్చరికలతో రైతులు అప్రమత్తం అయ్యారు.

ఎరుపెక్కిన కలెక్టరేట్లు

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలకు వ్యతిరేకిస్తూ కేంద్ర కార్మిక, రైతు సంఘాలు ఇచ్చిన దేశవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం జరిగిన ధర్నాలతో కలెక్టరేట్ కార్యాలయాలు ఎరుపెక్కాయి. కేంద్ర కార్మిక సంఘాలైన సిఐటియు, ఎఐటియుసి, ఐఎఫ్టియు, ఐఎన్టియుసి, ఇతర కార్మిక సంఘాల అనుబంధ కార్మికులు, ఎపి రైతు సంఘం, కౌలు రైతుల సంఘం, ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం వంటి రైతు సంఘాల ప్రతినిధులు పెద్దఎత్తున కలెక్టరేట్లకు తరలివచ్చి తమ నిరసనను వ్యక్తం చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు వ్యతిరేక విధానాలపై గళమెత్తారు.

పోర్టులో బియ్యం అక్రమ రవాణా

కాకినాడ పోర్టు కేంద్రంగా జరుగుతున్న పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం కలకలం సృష్టించింది. పౌరసరఫరాల శాఖామంత్రి మనోహర్ గతంలో సైతం తనిఖీలు నిర్వహించారు. సుమారు 13 మిల్లులు, గోదాముల్లో సుమారు 49,545.34 టన్నుల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. అందులో 25,386.72 టన్నులు పిడిఎస్ బియ్యంగా గుర్తించారు. ఈ నెల 26, 27 తేదీల్లో పౌర సరఫరాల సంస్థ ఛైర్మన్ తోట సుధీర్ కాకినాడ జిల్లాలో పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి పిడిఎస్ బియ్యం నిల్వలను గుర్తించారు. అనంతరం కాకినాడ పోర్టు నుంచి పశ్చిమ ఆఫ్రికాకు పిడిఎస్ బియ్యంతో బయలుదేరిన స్టెల్లా ఎల్ నౌకలో కాకినాడ జిల్లా కలెక్టర్ షాన్మోహన్ తనిఖీలు నిర్వహించి పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. అందులో 640 టన్నుల పిడిఎస్ బియ్యం ఉన్నట్లు కలెక్టర్ నిర్ధారించారు. దీంతో రాష్ట్ర డిప్యూటీ సీఎం కె.పవన్ కళ్యాణ్ హుటాహుటిన కాకినాడ పోర్టుకు చేరుకోవడంతో మరోసారి పిడిఎస్ బియ్యం అక్రమ రవాణా వ్యవహారం వేడెక్కింది. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై కాకినాడ డిఎస్ఒను రాష్ట్ర ప్రభుత్వం హెడ్ క్వార్టర్కు సరెండర్ చేసింది. పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాపై సిఐడి, సిబిఐ విచారణ చేయాలనే దానిపై ఈ నెల 4న జరిగే రాష్ట్ర కేబినేట్లో చర్చిస్తామని డిప్యూటీ సీఎం ప్రకటించడం చర్చానీయాంశం అయింది.

టీచర్స్ ఎంఎల్సి ఎన్నికల ప్రచారం

తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల ఉపాధ్యాయ నియోజకవర్గ ఎంఎల్సి ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. టీచర్స్ ఎంఎల్సి అభ్యర్థులుగా ఐదుగురు పోటీలో ఉన్నారు. ఇందులో పిడిఎఫ్ అభ్యర్థిగా బొర్రా గోపిమూర్తి పోటీ చేస్తున్నారు. ఉభయ ఉమ్మడి గోదావరి జిల్లాల్లో ఆయన విస్తృతంగా ఎన్నికల ప్రచారాన్ని నిర్వహిస్తున్నారు. ఈ నెల 3వ తేదీతో ఎన్నికల ప్రచారం ముగయనుంది. డిసెంబర్ 5వ తేదీన పోలింగ్ ప్రక్రియ జరగనుంది. అధికార యంత్రాంగం పోలింగ్కు సంబంధించిన ఏర్పాట్లలో నిమగ్నమయ్యింది.

ఆధునిక వైద్యం ఎంతో అవసరం: యనమల

ప్రజాశక్తి - ఏలేశ్వరం



రిబ్బన్ కట్ చేసి ఆసుపత్రిని ప్రారంభిస్తున్న యానమల

గ్రామీణ ప్రాంతాల్లో ఆధునిక వైద్యం యొక్క అవసరం ఎంతో ఉందని మండలి అధికారపక్ష నాయకుడు యనమల రామకృష్ణుడు అన్నారు. శనివారం అత్యాధునిక పరికరాలతో ఆధునీకరించిన విజయ హాస్పిటల్ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా యనమల మాట్లాడుతూ ఏజెన్సీ ప్రాంతాలకు ముఖద్వారమైన ఏలేశ్వరంలో ఆధునిక వైద్య సేవలు అందించేందుకు ముందుకు వచ్చిన వైద్యులు అభినందనీయులన్నారు. టిటిడి డైరెక్టర్ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ గత 40 ఏళ్లుగా వైద్యరంగంలో విశేష అనుభవం కలి విజయబాబు విదేశాలకు వెళ్లకుండా సొంత ఊరిపై మమకారంతో విజయ హాస్పిటల్స్ను ఏర్పాటు చేసి ప్రజలకు వైద్య సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఎంఎల్ఎ మిరియాల శిరీష మాట్లాడుతూ ఏలేశ్వరంలో ఆధునిక వైద్యాన్ని అందుబాటులోకి తీసుకురావడం పట్ల ఆమె అభినందనలు తెలిపారు. ఎంఎల్ఎ పరుపుల సత్యప్రభ మాట్లాడుతూ తక్కువ ఫీజులకు వైద్యం అందిస్తూ పేద, మధ్యతరగతి ప్రజలు మన్ననలు పొందుతున్న విజయ హాస్పిటల్స్ను ఆధునీకరించడం సంతోషకరమన్నారు. విజయ హాస్పిటల్ ఫౌండర్ డాక్టర్ ఎస్.విజయబాబు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో కాకినాడ, రాజమహేంద్రవరం వంటి సుదూర ప్రాంతాలకు రోగులు వెళ్లేందుకు అనేక వ్యవయ ప్రయాసలకు గురౌతున్నారని అన్నారు. అందుకనే ఐసియుతో పాటు, రెండు ఆధునిక ఆపరేషన్ థియేటర్లను ఏర్పాటు చేశామన్నారు. కో-ఫౌండర్ సఖిరెడ్డి వెంకట్ మాట్లాడు తూ తమ ఆసుపత్రిలో అధునాతన లేబరేటరీ, డిజిటల్ ఎక్సరేతో పాటు అనేక వైద్య పరీక్షలు అందుబాటులోకి తీసుకువచ్చి 24 గంటలు ఆయా రంగాల్లో నైపుణ్యం కల్గిన వైద్యులను నియమించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్ఛార్జ్ వరుపుల తమ్మయ్య బాబు, మాజీ ఎంఎల్ఎ వరుపుల సుబ్బారావు, టిడిపి రాష్ట్ర కార్యదర్శి వివిఎస్ఎన్.రాజేష్, ఎంపిపి గొల్లపల్లి బుజ్జి, అలమండ చలమయ్య, లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డాక్టర్ అనసూరి నాగేశ్వరరావు, గోళ్ళ నాగేశ్వరరావు, రౌతు సహదేవుడు, నారాయణరావు పాల్గొన్నారు.

ఎస్ఐ, ఎఎస్ఐలను అభినందించిన ఆలయ కమిటీ

ప్రజాశక్తి - పెదపూడి

పెదపూడి గ్రామంలో గౌరీ దేవి సాంబశివుడు జాతర మహోత్సవంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా విధులు నిర్వర్తించిన ఎస్ఐ రామారావు, ఎఎస్ఐ శ్రీనివాసులను ఉత్సవ కమిటీ అభినందించింది. శనివారం స్టేషన్లో ఉత్సవ కమిటీ ప్రతినిధులు వారిని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు బిట్రా బద్రం, పచ్చారు బుల్లియ్య పాల్గొన్నారు.

వల్లభ స్వామికి రూ.3 లక్షల ఆదాయం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని తిరుపతి గ్రామంలోని శృంగార వల్లభ స్వామికి శనివారం ఒకరోజు వివిధ రూపాల్లో రూ.3.00,503 ఆదాయం వచ్చిందని ఆలయ కార్యనిర్వాహణాధికారి వడ్డి శ్రీనివాసరావు తెలిపారు. వివిధ దర్శనం టిక్కెట్లు ద్వారా రూ. 2,04,210, అన్నదాన విరాళాల ద్వారా రూ. 61,968, కేశఖండన ద్వారా రూ.6,960, తులా భారం ద్వారా రూ.350, లడ్డూ ప్రసాదం ద్వారా రూ.27,015 వెరసి రూ.3,00,503 ఆదాయం సమకూరిందన్నారు. యాత్రికులకు ఉదయం పులిహార, మధ్యాహ్నం అన్నదానం నిర్వహించామన్నారు. ఆలయ అర్చకులు పెద్దింటి పురుషోత్తమాచార్యులు, పెద్దింటి నారాయణచార్యులు, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు, సేవలందించారని తెలిపారు.



అన్నదానం చేస్తున్న నిర్వాహకులు

ఔట్సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెద్దాపురం



కమిషనర్కు వినతిపత్రం ఇస్తున్న సిబ్బంది

మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగంలో అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఎపి మున్సిపల్ ఇంజనీరింగ్ వర్కర్స్ యూనియన్ ప్రతినిధులు కోరారు. ఈ మేరకు శనివారం యూనియన్ ప్రతినిధులు కమిషనర్ కెవి.పద్మావతికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలగా ఇంజనీరింగ్ విభాగంలో టెక్నికల్, నాన్ టెక్నికల్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులుగా విధులు నిర్వహిస్తున్నామన్నారు. టెక్నికల్ ఉద్యోగులకు రూ.29,200, నాన్ టెక్నికల్ ఉద్యోగులకు రూ.24,500 వేతనాలు ఇవ్వాలని, చనిపోయిన కార్మికుల కుటుంబానికి రూ.10 లక్షలు, వైకల్యం కలిగిన వారికి రూ.5 లక్షలు నష్ట పరిహారం ఇవ్వాలని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని కోరారు. ఆదివారాలు, జాతీయ, రాష్ట్ర సెలవులు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. డిసెంబర్ 9వ తేదీలోగా తమ సమస్యలు పరిష్కరించకపోతే 9వ తేదీ నుంచి సమ్మె చేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నాగేశ్వరరావు, కెవి.రమణ, బి.వీరభద్రరావు, బి.నారాయణరావు, ఎస్కె.బషీరుద్దీన్, ఐఎస్ఎ.స్వామి, పి.శ్రీను, ఎస్.సత్తిరాజు పాల్గొన్నారు.

కష్టాల్లో ఉన్న వారిని ఆదుకుంటా

ప్రజాశక్తి - ప్రత్తిపాడు

నియోజకవర్గంలో కష్టాల్లో ఉన్న వారిని ఆదుకోవడానికి నా వంతు సహకారాన్ని అందిస్తానని వైసిపి నేత ముదునూరి మురళీకృష్ణంరాజు అన్నారు. శనివారం ఒమ్మంగి గ్రామంలో ప్రమాదవశాత్తు గాయపడిన మెహారా దేవతను ఆయన పరామర్శించారు. బాధిత కుటుంబానికి రూ.5 వేలు ఆర్థిక సాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కష్టం వచ్చిన కార్యకర్తలకు అండగా ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో రామిశెట్టి బుల్లి రామకృష్ణ, వైస్ ఎంపిపి ఏనుగు శ్రీను, కొప్పన సుబ్బారావు, కోలా తాతబాబు, మాగాపు శివ, యాళ్ళ ఏసు పాల్గొన్నారు.

పాఠశాలలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలి

ప్రజాశక్తి - పిఠాపురం

రాబోవు రెండేళ్లలో నియోజకవర్గంలోని ప్రతీ పాఠశాలను ఆదర్శవంతంగా తీర్చిదిద్దడానికి చర్యలు తీసుకోవాలని డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ ఒఎస్డి వెంకటకృష్ణ అన్నారు. శనివారం పాఠశాలల అభివృద్ధిపై స్థానిక రథాలపేట అంబేద్కర్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్లో ప్రత్యేక శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెచ్ఎంలు ముందు చూపుతో విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలన్నారు. వారికి అందించాల్సిన మౌళిక సదుపాయాలపై ఇంజనీర్లు, విద్యాశాఖ అధికారులు, మండలాభివృద్ధి అధికారులు, ప్రధానోపాధ్యాయులకు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వార అవగాహన కల్పించారు. తాను చదివి అభివృద్ధి చేసిన ఒక పాఠశాలను లఘు చిత్రంగా రూపొందించి ప్రదర్శించారు. పాఠశాల అభివద్ధికి ప్రణాళికలు తయారు చేయాలని తద్వార విద్యార్థులకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డిఇఒ పి.రమేష్, డిప్యూటీ సిఎం కార్యాలయం నుంచి శివరాం, హెచ్ఎంలు పాల్గొన్నారు.

పారా లీగల్ వాలంటీర్స్కు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ

జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పారా లీగల్ వాలంటీర్స్ పథకం క్రింద ఒక ఏడాది పని చేసేందుకు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వాసుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. మెట్రిక్యూలేషన్ లేదా దానితో సరి సమానమైన అర్హత కలిగిన 18 సంవత్సరాలు నిండిన వారు అర్హులన్నారు. మౌఖిక ఇంటర్వ్యూలు ద్వారా ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. డిసెంబర్ 21వ తేదీలోగా దరఖాస్తులను అందజేయాలన్నారు. అమలాపురం, కాకినాడ, పెద్దాపురం, పిఠాపురం, రామచంద్రపురం, రాజోలు, తుని, ఆలమూరు, ముమ్మిడివరం, కొత్తపేట, అనపర్తి, ప్రత్తిపాడు, రంపచోడవరం, అడ్డతీగల మండలాల్లో ఒక్కొక్క మండలంలో 25 ఖాళీల చొప్పున దరఖాస్తులను స్వీకరించడం జరుగుతుందన్నారు. రాజమహేంద్రవరంలో 50 ఖాళీలు ఉన్నాయని తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ లేదా మండల న్యాయ సేవాధికార కమిటీల వద్ద దరఖాస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు.

4 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలో వారానికి ఒకరోజు పారిశుధ్య విభాగం నిర్వహించే గ్యాంగ్ వర్క్లో భాగంగా శనివారం 1, 14, 24, 19 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా సానిటరీ ఇన్స్పెక్టర్ బి.ఆదినారాయణ మాట్లాడుతూ నాలుగు వార్డుల పరిధిలో ప్రతి ప్రాంతాన్ని పరిశుభ్రం చేయడంతోపాటు డ్రెయిన్లలో పూడికతీత చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సానిటరీ మేస్త్రీలు, సానిటరీ కార్యదర్శులు సూరిబాబు, బుజ్జి, రాజబాబు, శేషారావు, కృపాకర్, దాదాజీ, దుర్గాప్రసాద్, వరప్రసాద్, ప్రత్యూష, భవాని, హైమా పాల్గొన్నారు.

ఐక్యతతో ముందుకు సాగాలి

ప్రజాశక్తి - సామర్లకోట

రాజకీయాలకు అతీతంగా కాపు సామాజికవర్గం ఐక్యతతో ముందుకు సాగాలని ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప, జనసేన జిల్లా అధ్యక్షులు, కుడా ఛైర్మన్ తుమ్మల రామస్వామి అన్నారు. శనివారం సామర్లకోట విస్తరణా శిక్షణా కేంద్రం ఆవరణలో కాపు ఆత్మీయ సమ్మేళన వన సమారాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాపుల అభివృద్ధికి రాజకీయాలతో సంబంధం లేకుండా కృషి చేయాలన్నారు. నియోజక వర్గాల్లో కాపు కళ్యాణ మండపాలు నిర్మాణం అవుతున్నాయని, వాటిని సంఘీయులంతా వినియోగించుకోవాలన్నారు. వివిధ పరీక్షలలో మంచి మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రోత్సాహక బహుమతులు అందచేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ చినరాజప్ప, కుడా ఛైర్మన్ రామస్వామిలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు దవులూరి సుబ్బారావు, టిడిపి నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, అడబాల కుమార స్వామి, జనసేన నాయకురాలు దార్లపూడి క్రాంతి, గోరకపూడి చిన్నయ్యదొర, పారిశ్రామికవేత్త పడాల సంజయ్, కాపు, తెలగా, బలిజి, ఒంటరి కులాలకు చెందిన నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

ఎయిడ్స్పై అవగాహనా ర్యాలీ

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం: ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో ఎయిడ్స్ డే సందర్భంగా శనివారం పెద్దాపురం మండలం పులిమేరు గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఎయిడ్స్ అనేది అంటువ్యాధి కాదని, తగిన జాగ్రత్తల ద్వారా ఎయిడ్స్ వ్యాధిని నిర్మూలించ వచ్చునని ప్రజలకు వివరించారు. ఎయిడ్స్ వ్యాధి సోకకుండా ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో సూచనలు చేశారు. ఈ వ్యాధిని ఎలా గుర్తించవచ్చు, వాటి యొక్క సూచనలు, తగిన జాగ్రత్తలు తీసుకొనుట ద్వారా ఆ వ్యాధిని నిర్మూలించవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో పులిమేరు పంచాయతీ సెక్రటరీ ఎస్.సంజీవ్కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.ప్రశాంతి, బి.రేణుక, బి.నిహారిక, విద్యార్థులు పాల్గొన్నారు.

3న వికలాంగుల దినోత్సవం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మహాత్మా గాంధీ మున్సిపల్ పాఠశాల ఆవరణలోని భవిత కేంద్రం వద్ద డిసెంబర్ 3 వ తేదీన ప్రపంచ వికలాంగుల దినోత్సవాన్ని నిర్వహించనున్నట్లు భవితా సిబ్బంది బి.దుర్గాప్రసాద్, బి.ఆనందరావు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారన్నారు. మండల పరిధిలోని జడ్పి, ప్రభుత్వ పాఠశాలలు, ఎయిడెడ్ పాఠశాలల్లో చదువుతున్న వికలాంగులు, వారి తల్లీదండ్రులు పాల్గొనాలని అన్నారు.

100 మందికి వస్త్రదానం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని వెట్లపాలేం గ్రామంలోని వేంకటేశ్వరస్వామి ఆలయం వద్ద కార్తికమాసం ముగింపు సంధ్భంగా దాత దేశిన సత్యనారాయణ సహకారంతో 100 మంది పేదలకు వస్త్రదానం చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ దర్మకర్త పెండ్యాల నాగేశ్వరరావు దాతను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

అభయారణ్యాన్ని సందర్శించిన విద్యార్థులు

ప్రజాశక్తి - తాళ్లరేవు

నాగార్జున విశ్వవిద్యాలయం విద్యార్థులు కోరంగి అభయారణ్యాన్ని శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా చొల్లంగి మడనర్సరీలోని పలు వృక్షజాతులను, పక్షులు, వన్యప్రాణుల గురంచి ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె.మహేష్ విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్బిఒలు కె.ధనుంజయరావు, సిహెచ్.ధనలక్ష్మి, అటవీ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

అప్రోచ్ పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక లూథరన్ హైస్కూల్ సెంటర్ నుంచి శ్రీ ప్రకాష్ స్కూల్ వరకూ అప్రోచ్ పనులు శనివారం ప్రారంభం అయ్యాయి. 10 సంవత్సరాల క్రితం సిమెంట్ రోడ్డు నిర్మించిన సమయంలో 4 రహదారులకు అప్రోచ్ నిర్మించలేదు. దీంతో నువ్వుల గుంట వీధి, వరహాలయ్య పేట, సత్తమ్మ కాలనీ, గౌరీకోనేరు కాలనీ ప్రాంతాల నుంచి రామారావు పేటకు వాహనాలపై వెళ్లేవారు పలు ఇబ్బందులను ఎదుర్కొనేవారు. ప్రజల ఇబ్బందులను మున్సిపల్ అధికారుల దృష్టికి పలు రూపాల్లో ప్రజలు తీసుకెళ్లారు. ఈ నేపథ్యంలో శనివారం అప్రోచ్ పనులు ప్రారంభించడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

బహుముఖ ప్రజ్ఞాశాలి 'నండూరి'

ప్రజాశక్తి - కాకినాడ



నివాళులర్పిస్తున్న సిపిఎం నేతలు

కమ్యూనిస్టు ఉద్యమ తొలి పూర్తికాలం కార్యకర్త నండూరి ప్రసాదరావు బహుముఖ ప్రజ్ఞాశాలి అని సిపిఎం జిల్లా నేత దువ్వా శేషబాబ్జీ అన్నారు. శనివారం స్థానిక సుందరయ్య భవన్లో సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నండూరి ప్రసాదరావు 23 వర్ధంతిని నిర్వహించారు. సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం.రాజశేఖర్, జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేషబాబ్జీ, మహిళా నేతలు సిహెచ్.రమణి, సిహెచ్.వేణు ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖాసా జమీందారీ కుటుంబంలో జన్మించినా నండూరి కడవరకు కష్టజీవుల పక్షాన నిలిచారని కొనియాడారు. నండూరి సిఐటియు ఆంధ్రప్రదేశ్ వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శిగా కార్మికోద్యమ నిర్మాణానికి ఎనలేని కృషి చేశారని కొనియాడారు. నేటితరం నండూరి స్ఫూర్తితో ప్రజాసేవకు అంకితం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కన్వీనర్ పలివెల వీరబాబు, మలక వెంకట రమణ, నాగలక్ష్మి, భూలక్ష్మీ, కె.వీరబాబు, యు.సత్యనారాయణ, మేడిశెట్టి వెంకటరమణ, రాణి, ప్రసాద్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

మద్దింశెట్టి సత్యానందంకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మేయర్గా పని చేసిన మద్దింశెట్టి సత్యానందం వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. స్థానిక ఫెర్రీ రోడ్లో ఉన్న ఆయన విగ్రహానికి ప్రాంతీయ పరిపాలనాదికారి ఆర్.మునిస్వామి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖండవల్లి రామకృష్ణ, ఎస్ఐ మురుగానందం పాల్గొన్నారు.

ఘనంగా కార్తిక వన సమారాధన

ప్రజాశక్తి - యానాం

స్థానిక ఫెర్రీ రోడ్డులో శ్రీకృష్ణ చైతన్య యాదవ సంఘం ఆధ్వర్యంలో మట్టా సురేష్బాబు అధ్యక్షతన కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సంఘ అధ్యక్షులు కుండల సాయికుమార్, అల్లు రాజు, మందాల గంగ సూర్యనారాయణ, గొంటి కుమార్ చౌదరి పాల్గొని మాట్లాడారు.

పాస్పోర్టు పడిపోయినది

అమలాపురం మండలం, సమనస గ్రామం, మధురపేటకు చెందిన జల్లి శ్రీనివాసరావు, S/o. వెంకటేశ్వరరావు కు చెందిన **P 2381411** నెంబరు గల పాస్పోర్టు పడిపోయినది. జిరాక్స్ నిమిత్తము సమనస నుండి అమలాపురం వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. దొరికినవారు క్రింది అడ్రస్కు అందజేయగలరు.

జల్లి శ్రీనివాసరావు
S/o. వెంకటేశ్వరరావు
డోర్ నెంబర్: 1-63/1, మధురపేట,
సమనస గ్రామం, అమలాపురం మండలం
డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా
సెల్: 95504 96261

ప్రకటన

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, అమలాపురం

O.S. No. 74/2023

Between:

దొమ్మేటి నాగమణి ...*Plaintiff/ Petitioner*

మరియు

వాసర్ల చేతన్బాబు ...*Defendant/ Respondent*

To:

వాసర్ల చేతన్బాబు, S/o. సత్యనారాయణ, హిందువు, ఇనాం, 35 సంవత్సరములు, డోర్ నెంబర్: 6-120/1, నియర్ మార్కెట్, పుల్లేటికుర్రు గ్రామం, అంబాజీపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా.

పై నెంబర్ దావాలో మీకు నోటీసులు అమలు నిమిత్తము అనేక పర్యాయములు పంపించినను మీరు సదరు దావాలో సమన్లు తీసుకొనుట లేదు. దాని నిమిత్తము మీకు నోటీసులు అమలు జరుపు నిమిత్తమును, మీరు స్వయముగా గానీ, లేదా ప్లీడరు గారి ద్వారా గాని **ది. 18-12-2024వ తేదీన** పై కోర్టు వారి ఎదుట అనగా సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, అమలాపురం వారి ఎదుట హాజరు కావలెను. లేని పక్షమున మీకు పరోక్షంగా దావా విచారించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

కుడుపూడి అశోక్
అడ్వకేట్ & నోటరీ
అమలాపురం
అమలాపురం
ది.29-11-24
సెల్: 9618536789

బహిరంగ ప్రకటన

మల్ల శ్రీ గణేష్, S/o. మల్ల ప్రకాశరావు, డోర్ నెం. 2-5-27/1, మణుగుల దిబ్బ, సామర్లకోట, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, ఆధార్ నెం. 9848 4993 4184 అను వారు బహిరంగంగా తెలియజేయునది ఏమనగా, మల్ల ప్రకాశరావు, S/o. ఎల్లయ్య, ఆధార్ నెం. 8142 1441 7612, డోర్ నెం. 2-5-29/1, మణుగుల దిబ్బ, సామర్లకోట, కాకినాడ జిల్లా, ఆంధ్రప్రదేశ్, మల్ల యల్ల ప్రశాంత్కుమార్, ఆధార్ నెం. 4897 5737 3828, కాకినాడ జిల్లా, సామర్లకోట మండలం, సామర్లకోట మణుగుల దిబ్బ, సర్వే నెం. 344/2 నందు నా యొక్క సోదరుడైన మల్ల యల్ల ప్రశాంత్ కుమార్ మాకు ఉమ్మడిగా దఖలుపడిన సామర్లకోట మణుగుల దిబ్బ డోర్ నెం. 2-5-29 లో దస్తావేజు నెం. 1289/2018, 97.5 చదరపు గజాలు స్థలంలో వున్న పాడుపడిన పెంకుటిల్లును నా యొక్క అనగా మల్ల శ్రీ గణేష్ అనుమతి లేకుండా నేను లేని సమయం చూసి ఇంటిని నేలమట్టం చేసి, ఉమ్మడి ఆస్తిని కబ్జా చేయాలని ప్రయత్నించినారు. మరియు నా యొక్క అనుమతి లేకుండా అమ్మబడిన పూర్వీకుల ఆస్తిని వేరొకరికి లీజుకు ఇచ్చే ఉద్దేశ్యంతో ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలియ వచ్చింది. ఇది చట్టరీత్యా నేరం. ఈ స్థలమును ఎవరికైనా లీజుకు ఇచ్చినా, లీజుకు తీసుకున్నా లేదా స్వంత ప్రయోజనాలకు ఉపయోగించినా చట్టపరమైన చర్యలు తీసుకొనబడును అని ఇందుమూలముగా బహిరంగ ప్రకటన ద్వారా తెలియజేయుచున్నాము.

మల్ల శ్రీ గణేష్, S/o. మల్ల ప్రకాశరావు
డోర్ నెం. 30-71-9/1, వడ్లపూడి ఆర్.హెచ్.కాలనీ,
ఎల్.ఐ.సి.నాయుడు హౌస్,
విశాఖపట్నం-530046, సెల్: 8522999736

IN THE COURT OF PRL. SENIOR CIVIL JUDGE, RAJAHMUNDRY

E.P.10/24 , O.S.33/15

Between:-

Choragudi venkata Subbarao ...DHR

And

Bojja Anu Venkat s/o Venkata Ramana,Software Employee & business DNo:18-140/12, Dowlaishwaram ...JDR

పై నెంబరులో మీకు శ్రీ కోర్టు వారు నోటీసు నిమిత్తం ది. **26-12-2024** సం॥తేదికి వాయిదా వేసి ఉన్నారు. కావున వాయిదా రోజు ఉదయం **10.30** గం॥లకు పై కోర్టులో మీరు స్వయంగా కాని వకీల్ ద్వారా కాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

G.Srinivasulu Reddy
K.V.Narasambhotlu
Rajhmundry **DHR** తరుపు అడ్వకేట్స్
30-11-2024 రాజమండ్రి

మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం

I.P.No.41/2024

Between:-

Sappati Veera Venkata Satya Sai S/o Sappati Srinivasa Rao, Hindu, aged 32 years, Business, R/o D.No.5-164, Butchiyya Nagar, Morampudi, Rajmahendravaram, E.G., Dist., ...Petitioner

And

1. Kanakabhargavi Vastralayam Rep. Prop, Srinu S/o not known Hindu, aged 45 yrs, Business, R/o Shop No. 141, MGNC Complex, Dwarapudi Cloth Market, Dwarapudi, E.G.Dist.,
2. Krishna Fashions (Rama Raj) MGWC Market, Opp. West Main Gate, D.No.48-08-11, Thadithota, Rajamahendravaram, E.G.Dist.,
3. Dattasai Fashions (Blossom), D.No.45-29-37/8, 1st Floor, Sambasiva Complex, Thadithota, Rajamahendravaram, E.G.Dist.,
4. Padmanabha Textiles MGWC Market, Opp. West Main Gate, Shop No.28, Thadithota, Rajamahendravaram, E.G.Dist.,
5. Ankam Parameswara Rao s/o Not known, S/o Suryanarayana, business, Hindu, aged 35 yrs,Ratnala Cheruvu, Mangalagiri,Gunturu
6. Kommana Ramakrishna S/o Mohana Rao, Hindu, aged 48 yrs, business, D.No.85-7-18/3, V LPuram, beside Telukula Cheuru park road, Rajamahendravaram, E.G.Dist.,
7. Chappati Satyavani W/o not known, Hindu, aged 45 yrs, Hotel business, Main Road, Dommeru, W.G.Dist.,
8. Kanikicherla Nageswara Rao S/o Not known, Hindu, aged 55 years, Opp. Aunty Hotel House, Thadithota, Rajamahendravaram.
9. Tejasri Matching Centre Rep. Prop. Satyasai, S/o not known Business, aged 30 yrs, MGWC Market, Opp. KSR Complex, and SBI Bank, Tadithota, Rajamahendravaram, E.G.Dist.,
10. Jagadeeswari Garments Rep. Prop. Vishnu S/o not known, Hindu, aged 40 years, business, Opp. Mamata Garments, MGWC Market, Tadithota, Rajamahendravaram, E.G.Dist.,
11. Hero Fin Card (Reddy Babu Motors) Represented by Prop. D.Subba Reddy RTC Complex, Raod, Rajamadhenravaram, E.G.Dist.,

...Respondents

పై గ్రంధములో పిటీషనరు/డెటరు తనకు గల అప్పులు చెల్లించు శక్తి లేదని ఇన్సాల్వెంటుగా / దివాళాదారుగా డిక్లేరు చేయమని కోరుచూ పై పిటీను దాఖలు చేసియున్నారు. కావున పైన తెలిపిన రెస్పాండెంటుకు గాని, ఎవరికైనా పై గ్రంధములో ఏమైనా అభ్యంతరములు ఉన్న ఎడల ది. 30-12-2024 తేదీన పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, ప్లీడరు గారి ద్వారా గాని ఉదయం గం॥ 10.30 ని॥లకు హాజరై వారికి గల అభ్యంతరములు పై కోర్టు వారి ఎదుట మనవి చేసుకోవలెను. కావున ఎల్లరకు తెలియపర్చడమైనది.

జి.శ్రీనివాసరావు
అడ్వకేటు
రాజమండ్రి
రాజమండ్రి
02-12-2024